

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# శివారు.. అశ్లీల జోరు



మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడిన నిందితులు





ఇటీవల మహేశ్వరంలో పట్టుబడిన యువతులు

రేవ్ పార్టీ అంటే సంగీతం, నృత్యం, పార్టీలు, ఆనందం. ఇవన్నీ లైసెన్స్ పొందిన నైట్ క్లబ్‌ల్లో సాగే వ్యవహారం. కానీ రాను రాను డీజేలు, లేజర్ లైట్లు, లైవ్ పాప్ అండ్ ర్యాప్, ఎలక్ట్రానిక్ సంగీతకారుల హోరు, అర్ధనగ్న దృశ్యాలు, బాడీ పెయింటింగ్స్, విజువల్ ఎఫెక్ట్, మద్యం, మాదకద్రవ్యాల వినియోగం, లైంగిక కార్యకలాపాలు, అమ్మాయిలపై వేధింపులు, ఒక్కోసారి అత్యాచారాలకు నిలయంగా రేవ్ పార్టీలు మారిపోయాయి. ఒకప్పుడు హైదరాబాద్ పబ్‌లకే రేవ్ కల్చర్ పరిమితమవ్వగా.. కాలానుగుణంగా ఈవెంట్ ప్రమోటర్లు తమ వ్యూహాలను మార్చుకుంటూ శివారులకూ ఎగబాకుతున్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అసభ్య సంస్కృతికి ఆజ్యం

### యువతను చెడగొడుతున్న రేవ్‌పార్టీలు

- ఒక చేతిలో మందు.. మరో చేతిలో మగువ
- తాగి ఊగుతూ ఒళ్లు తెలియని ఎంజాయ్‌మెంట్
- జిల్లాలో వరుస ఉదంతాలతో ఆందోళన
- రెండు రోజుల క్రితం మహేశ్వరంలో ప్రోత్సాహకాల పేరుతో విందు..చిందు
- తాజాగా మంచాల మండలం లింగంపల్లిలో కిట్టిపార్టీ పేరుతో అశ్లీల నృత్యాలు
- 25 మంది యువతీ, యువకుల అరెస్ట్
- రూ.2.45 లక్షల నగదు, 11 కార్లు స్వాధీనం
- పట్టుబడిన వారిలో ప్రముఖులు?



లింగంపల్లిలో రేవ్‌పార్టీ నిర్వహించిన ఫామ్‌హౌస్ మార్గం



బుధవారం రాత్రి మంచాల మండలం లింగంపల్లిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

**మంచాల/రంగారెడ్డి అర్బన్ అక్టోబరు 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని కొన్ని ఫామ్ హౌస్‌లు రేవ్ పార్టీలకు అడ్డాలుగా మారుతున్నాయి. జనావా సాలకు దూరంగా ఉన్న ప్రాంతాలను ఎంచుకుని నిర్వా హకులు రేవ్ పార్టీలు ఏర్పాటు చేస్తున్నారు. ముందే ఎంపిక చేసుకున్న వాళ్లను ఆహ్వానించి... మందుతో విందు చేసుకుని చిందులేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో అయితే పోలీసుల నిఘా ఉండదనే ఉద్దేశంతో రెచ్చిపో తున్నారు. కంపెనీల ప్రచారం, ఏజెంట్లలో వినోదం నింపడానికి నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘి స్తున్నారు. కొంతమంది బడా వ్యక్తుల జన్మదినాలు, ఇతర వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడానికి రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నారు. పబ్బులలో రేవ్ పార్టీలు జరుగుతున్నా... పట్టించుకోవడంలేదనే విమర్శలు ఎక్కువైన నేపథ్యంలో పోలీసులు నిఘా పెంచారు.

మంచాల మండలం లింగంపల్లిలోని సప్తగిరి ఫాంహౌస్‌లో గుట్టు చప్పుడు కాకుండా ముజ్రా పార్టీ వ్యవహారం కలకలం రేపింది. బుధవారం రాత్రి కిట్టిపార్టీ పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా యువతులతో ఇక్కడ అశ్లీల నృత్యాలు చేయిస్తుండగా పోలీసులు దాడిచేసి భగ్నం చేశారు. 25 మంది యువతీ, యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2.45 లక్షల నగదు, 11 కార్లతోపాటు 25 సెల్‌ఫోన్‌లు, మూడు ఫుల్ బాటిల్స్, 18 బీర్ బాటిల్స్, స్వాధీనం చేసుకున్నారు. ఈ పార్టీలో నగరానికి చెందిన 17 మంది యువకులు పాల్గొన్నారని ఎస్ఐ నాగేశ్వర్ రావు తెలిపారు. 8 మంది యువతులను, 17 మంది యువకులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. పట్టుబడిన మిగతా 2లో

## అనంతగిరుల మాటున చీకటి దందా

- పర్యాటకుల ముసుగులో మాదకద్రవ్యాల విక్రయం
- జిల్లాలో సగం అనుమతిలేని ఫామ్ హౌస్‌లే
- పలు రిసార్ట్‌లలో అసాంఘిక కార్యకలాపాలు
- ఇటీవల ఒక ఫామ్ హౌస్ సీజ్
- పదేళ్లుగా గుప్పుమంటున్న గంజాయి



(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)

ఆహ్లాదకరమైన అనంతగిరుల మాటున చీకటి దందాలు రాజ్యమేలు తున్నాయి. ఈ ప్రాంతం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. వికారాబాద్‌కు వచ్చే పర్యాటకుల్లో కొంతమంది డ్రగ్స్, గంజాయి తీసుకుంటున్నారని విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ పరిసరాలలో కొన్ని ఇల్లీగల్ రిసార్టులు యువతను మత్తులో ముం చేస్తున్నాయని తెలిసింది. వీకెండ్‌లో రేవ్ పార్టీలు మిగతా 2లో

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లు**

కేసులయినా అద్దెకు ఇవ్వడం ఆగదా? 2

## పొద్దుతిరుగుడు మాటున పుత్తడి!

- సన్‌ఫ్లవర్ విత్తనాల ప్యాకెట్‌లో కప్పి బంగారు కడ్డీలు
- గుట్టుగా విదేశాల నుంచి అక్రమ రవాణా
- శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారుల తనిఖీలు
- ఓ ప్రయాణికుడి నుండి రూ.2.37 కోట్ల విలువ చేసే బంగారం స్వాధీనం



విమానాశ్రయంలో పట్టుబడిన బంగారం కడ్డీలు

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుండి అక్రమంగా బంగారాన్ని తరలిస్తూ డిఆర్ఐ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశాల నుంచి బంగారాన్ని అక్రమ రవాణా చేస్తున్నారన్న పక్కా సమాచారంతో గురువారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు కాపుకాశారు. కువైట్ నుండి షార్జా మీదుగా శంషాబాద్ విమానాశ్రయాన్ని చేరుకున్న ఎయిర్ అరేబియా (జి9467) విమానంలో వచ్చిన ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఓ ప్రయాణికుడిపై అనుమానం వచ్చి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. లగేజ్‌ని స్కాన్ చేసి తనిఖీ నిర్వహించారు. బంగారం ఉన్నట్లు డిఆర్ఐ అధికారులు గుర్తించారు. బ్యాగులోని మెటాలిక్ డోర్ లాక్‌లో, పొద్దు తిరుగుడు విత్తనాల మాటున బంగారాన్ని దాచిపెట్టినట్లు గుర్తించారు. విత్తనాల ప్యాకెట్‌ను విప్పగా అందులో 24 క్యారెట్ల 1 కిలో 798 గ్రాముల బంగారు కడ్డీలు బయటపడ్డాయి. 2.37 కోట్ల విలువ చేసే ఈ బంగారు కడ్డీలను స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఆర్ఐ అధికారులు తెలిపారు.



శామీర్‌పేటలోని దర్గా చౌరస్తా వద్ద సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ ఐజి రాజీవ్‌గాంధీ హన్మంతు, మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి తదిరులు

## దాతలను విస్మరించి.. ఐదు నిమిషాల్లో ముగించి..

### సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన ప్రారంభోత్సవ తీరుపై స్థానికుల విమర్శలు

**శామీర్‌పేట, అక్టోబరు 16, ప్రభాతవార్త :** శామీర్‌పేటలోని దర్గా చౌరస్తా వద్ద సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ నూతనంగా నిర్మించిన భవనాన్ని రాష్ట్ర రెవెన్యూశాఖ స్పెషల్ సెక్రటరీ, కమిషనర్ అండ్ ఐజి రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ రాజీవ్‌గాంధీ హన్మంతు (ఐఏఎస్), మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి (ఐఏఎస్)లు గురువారం ప్రారంభించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ డిఐజి జింకాల మదుసూదన్‌రెడ్డి, కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అశోక్‌రావు, ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ అనిల్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా భారీ ఎత్తున పోలీసు బందోబస్తును కూడ ఏర్పాటు చేశారు. అయితే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనంను సంబంధిత శాఖ ఆయా అధికారులు విచ్చేసి ప్రారంభించి ఐదు నిమిషాల్లోనే ముగించి వెళ్లారు. అయితే ఈ భవన నిర్మాణంకు ప్రభుత్వ స్థలం గుర్తించటంతో పాటు స్థానిక నాయకులుగా పలువురు విరాళాలు (దాతలు) ఇచ్చిన వారికి ఎవరికి కూడ ఎలాంటి సమాచారం ఇవ్వకుండ ప్రారంభించటం ఎంత వరకు సబబు అని స్తానికులు ప్రశ్నిస్తున్నారు. విరాళాలాలు దాతలు ఇచ్చిన వారి పేర్లను ఏర్పాటు చేయాలని శామీర్‌పేట మాజీ ఎంపిటిసి వి.సుదర్శన్ సంబంధిత అధికారులను కోరారు.



కార్యాలయం భవనానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిఐజి

## పదిలో 100 శాతం లక్ష్యం

- విద్యాశాఖ కసరత్తుకు శ్రీకారం
- ప్రత్యేక తరగతులతో పాటు అభ్యాస దీపికల తయారీ
- బోధకులతో టెలీకాన్ఫరెన్స్, వెబ్‌కాల్స్
- విద్యార్థుల దత్తత, నిరంతరం పర్యవేక్షణ
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించే దిశగా విద్యాశాఖ ఇప్పటి నుంచే కసరత్తులు పెట్టింది. 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా వెనుక బడిన విద్యార్థులు వారి ర్యాంకులను మెరుగుపర్చుకోవడానికి చర్యలు చేపట్టింది. ఈ నెల 8వ తేదీ నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో ఈదిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 1,411 ఉండగా అందులో పదో తరగతి విద్యార్థులు 18757 మంది ఉన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు 1,935 ఉన్నాయని పాఠశాలల్లో 35,813 మంది విద్యార్థులు చదువుతున్నారు.

**అభ్యాస దీపికలు ఇలా..**

ప్రత్యేక తరగతులతో పాటు అభ్యాస దీపికల తయారీ, బోధకులతో టెలీకాన్ఫరెన్స్, వెకబ్‌కాల్స్, విద్యార్థుల దత్తత, నిరంతరం పర్యవేక్షణ వంటి చర్యలు తీసుకోనున్నారు. రోజూ సాయంత్రం 4.15 గంటల నుంచి 5,15గంటల వరకు అదనంగా గంటపాటు రోజుకో సబ్జెక్టు చొప్పున ప్రత్యేక తంగతులు నిర్వహిస్తున్నారు. వచ్చే జనవరి 9 వరకు ఈ ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. ఆలోగా సిలబస్ పూర్తి చేయాలని నిర్ణయించారు.



**ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి..**

ప్రతీ వారం ఒక్కో పాఠ్యాంశంపై పరీక్షలు నిర్వహించి ప్రతిభను అంచన వేసి వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నారు. జనవరి 10వ తేదీ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పెంపునకు విద్యాశాఖ సన్నద్ధం ఈ నెల 8నుంచి మొదలైన ప్రత్యేక తరగతులు జనవరి 10తర్వాత రెండు పూటలా ప్రత్యేక క్లాసులు విద్యార్థుల అభ్యాసన మెరుగునకు వారాంతపు పరీక్షలు తర్వాత నుంచి ప్రత్యేక తరగతులు రెండు పూటటా నిర్వహిస్తారు. ఉదయం 8గంటల నుంచి 9 గంటల వరకు సాయంత్రం యథాథంగా 4.15 గంటలను నుంచి 5.15 వరకు కొనసాగుతాయి.

ప్రత్యేక తరగతుల్లో భాగంగా ఏరోజు ఏసబ్జెక్టు బోధించాలన్న విషయంలో స్పష్టమైన షెడ్యూల్ను విద్యాశా ఖ అధికారులు ఇచ్చారు. పదో తరగతి పరీక్ష ల్లో ప్రభుత్వ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో ఎంసీఈఆర్టీ రూ పొందించిన వాటితో పాటు భాష నిపుణుల తో తయారుచేయించిన అభ్యాస దీపికలతో విద్యార్థులను సన్నద్ధం చేయనున్నారు. వారానికోసారి సమీప్రతి పాఠశాలలో వారానికి ఒకసారి ప్ర త్యేక తరగతులపై సమీక్ష జరుగుతోంది.

ప్రతి సబ్జెక్టుల్లో ఆయా పాఠ్యాంశాలపై వారాం తంలో విద్యార్థులకు క్విజ్ టెస్టు నిర్వహిస్తారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్ వంటి సబ్జెక్టుల్లో విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టేందుకు ఉపాధ్యాయులంత కలిసి కట్టుగా కృషి చేస్తున్నారు.



**కొడంగల్ బంద్ విజయవంతం** 3

మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపుపై నిరసన



3

**తలకొండపల్లి మండలంలో అక్రమ ఇసుక ఫిల్టర్ల ధ్వంసం**



4

**నిరుపయోగంగా కంపోస్ట్ యార్డ్**




బైకును ఢీకొట్టడంతో దెబ్బతిన్న కారు

## ప్రాణం తీసిన వేగం

### బైకును ఢీ కొట్టిన కారు
### యువకుడు మృతి
### మోత్కుపల్లి గ్రామంలో విషాదం

**కోట్‌పల్లి, అక్టోబరు 16, ప్రభాతవార్త :** అతివేగంతో ఓ కారు బైకును బలంగా ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం నాడు అర్థరాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన అంతగిరిపల్లి అంతయ్యకు చెందిన చిన్న కూమారుడైన శ్రీను, వయస్సు 25, వికారాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం నాడు రాత్రి సమయంలో పట్టణంలోని కమల్‌నగర్‌లోని తన స్నేహితుడిని వదిలి తిరిగి వికారాబాద్ వస్తుండగా అక్రమంలోనే మిగతా 2లో

## రాజ్ భవన్ ముట్టడిని విజయవంతం చేయాలి

**షాబాద్, అక్టోబరు 16 ప్రభాతవార్త :** బీసీలకు రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ పిలుపునిచ్చారు. షాబాద్ మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు అగ్రవ ర్ణాల పార్టీలు తీరని అన్యాయం చేస్తున్నాయని, బిసిలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం షాబాద్ మండల నాయకులు శ్రీనివాస్, అర్జున్, పగులయ్య, రవి, వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడతాం

### బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకుల స్పష్టీకరణ

**షాబాద్, అక్టోబరు16 ప్రభాతవార్త :** జనాభా ప్రాతిపదికన బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు తమ పోరాటమాగదని బిసిరిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో చేపట్టిన బిసి రిజర్వేషన్ రిలే నిరాహార దీక్షలు గురు వారంతో ఐదవ రోజుకు చేరుకున్నాయి. కురుమ సంఘం నాయకులు మద్దూరు పాండు, రాపోలు నర్సింలు, మరక సాయిలు, గుండాల శ్రీనివాస్, సత్తయ్య, శివ తదితరులు దీక్ష చేపట్టారు. సంఘీభావంగా షాబాద్, శంకర్పల్లి మండలాల వివిధ గ్రామాల కురుమ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 18న రాష్ట్ర బంద్‌కు బిసి సోదరులు భారీగా తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల రాజేందర్, తమ్మాలి రవీందర్, చేవెళ్ల స్వామి, రాము, ఒగ్గు రాజు, వెంకటయ్య, బీరయ్య, కుమార్, కిష్టయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## బంద్‌కు ఎల్.హెచ్.పి.ఎస్ సంపూర్ణ మద్దతు

**షాద్‌నగర్, అక్టోబరు16 ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై లంబాడి హక్కుల పోరాట సమితి, యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ ఐకాస పిలుపునిచ్చిన ఈ నెల 18వ తేదీ బంద్‌కు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారా సాధించాల్సిన అంశాన్ని రాష్ట్ర శాసనసభలో చర్చించి, ఆ నెపాన్ని ఇతరులపైకి తోసేసే కాంగ్రెస్ ప్రయత్నం కేవలం మూర్ఖత్వం అని అయోధ్య శ్రీనివాస్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థలకే పరిమితం కాకుండా, విద్య, ఉపాధి, కాంట్రాక్టులు వంటి అన్ని రంగాల్లోనూ బీసీలకు దక్కాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో ఈ వాటా లభిస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు మేలు జరుగుతుందని, ఈ మేరకు బీసీ సమాజం డిమాండ్ చేయాలని ఆయన సూచించారు.

బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18వ తేదీ బంద్ కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి మద్దతు తెలియజేసింది.

## 420 మాటలకు 42శాతం రిజర్వేషన్లు ధమాల్

**షాద్‌నగర్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** 4శాతం ఉన్న అగ్రవర్గాలకు 10శాతం రిజర్వేషన్లు, 56శాతం ఉన్న బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి మనసొప్పని అగ్రవర్ణ పాలకులు మనం వాళ్లనుండి అడుక్కోవడం కాదు మన హక్కు మనకి కావాలని అడుగుదాం అని బీసీ సేన నాయకురాలు జయ తెలిపారు. మనం ఎంతో మనకు అంత అనే నినాదంతో అందరం కలిస్తే మనకు వాళ్ళు వీళ్ళు ఇచ్చే అవసరం లేదనీ మన హక్కు మనమే మనమే నెరవేర్చుకుందాము అని తెలిపారు. కాన్స్టిట్యూషన్ ప్రకారం ఈ బిల్లును పార్లమెంట్లో ఆమోదించరు.అని తెలిసి కూడా మనలను బీసీలను నమ్మించింది ఈ అగ్రవర్గాల పాలకులు. ఇలాంటి నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ లు అందరం కలసి తగిన బుద్ధి చెబుధాం అని పేర్కొన్నారు.

## యువత సామాజిక బాధ్యతను విస్మరించకూడదు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** నేటి యువతలో శాస్త్రీయ ఆలోచనా విధానం కొరవడిందని సామాజిక బాధ్యతను మరచి పోకూడదని స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుంటోళ్ల యాదయ్య అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న శాస్త్రీయ ఆలోచనతో సామాజికమార్పు కోసం మనం కార్యక్రమాలపై ఇంటరాక్టివ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా యాదయ్య మాట్లాడుతూ ప్రజలు తమ స్వార్థంతో సామాజిక బాధ్యతను విస్మరిస్తున్నారని, స్ఫూర్తి సంస్థ చేపడుతున్న 10 అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సంస్కృతి కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ సామాజిక శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థలతో ఎన్ఎస్ఎస్ కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ సభ్యులు పరుశురాం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ డేటింగ్..ఫ్రెండ్‌షిప్ పేరిట

### రూ.6.49లక్షల మోసం

**హైదరాబాద్,అక్టోబరు16, ప్రభాతవార్త**

ఆన్‌లైన్ డేటింగ్, ఫ్రెండ్‌షిప్ స్కామ్‌లో ఓ వ్యక్తి రూ.లక్ష ల్లో మోసపోయాడు. దీంతో సైబర్‌క్రైం పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మలక్‌పేటకు చెందిన ఓ వ్యక్తి (32) వివాహం చేసుకునేం దుకు మ్యాట్రిమోనియల్ సెర్చ్ చేస్తుండగా తాన్య శర్మ అనే మహిళ నుండి వాట్సాప్ కాల్ వచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె రూ.1,950 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత అతన్ని ఫ్రెండ్‌షిప్ గ్రూప్‌లో చేరు స్తానని అతనితో చెప్పింది. తర్వాత మిస్ ప్రీతి,మిస్ రితిక ఇద్దరు అమ్మాయిలు సదరు వ్యక్తిని సంప్రదించారు. దీంతో వారు హోటల్ బుకింగ్, మీటింగ్ కన్ఫర్మేషన్, సర్వీస్ టాక్స్, రీఫండ్ ప్రాసెస్, అకౌంట్ వెరిఫికేషన్ ప్రైవసీ సెక్యూరిటీ వంటి వివిధ రీఫండబుల్ కేటగిరీల డబ్బులు చెల్లించాలని చెప్పడంతో వారి మాటలు నమ్మి పలు బ్యాంకు ఖాతాలకు మొత్తం రూ. 6,49,840లు బదిలీ చేశాడు. తర్వాత పలు రకాలుగా డబ్బులు అడగడంతో మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## టిఆర్‌పి పార్టీలో ప్రజాసేన పార్టీ విలీనం

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ విధానాలకు ఆకర్షితులై టిఆర్‌పి పార్టీలోకి వస్తున్నారని వర్కింగ్ ప్రెసిడెంట్ సుద గాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ,కోరుట్ల నియోజ కవర్గం కి చెందిన ప్రజా సేన పార్టీ అధ్యక్షులు ఆకుల హనుమండ్లు తమ పార్టీ ని హరిశంకర్ గౌడ్ సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో వీలీనం చేశారు. ఈ సందర్భంగా హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ తీన్మార్ మల్ల న్న నాయకత్వంలో 2028 లో బిసిల ప్రభూత్వాన్ని ఏ ర్పాటు చేయడం తథ్యం అని అన్నారు. అదే విదంగా ప్ర భుత్వానికి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశం పై చిత్తు శుద్ధి లేకుండా రాజకీయ అవసరాల కో సం వాడుకుంటు,బిసిలను మభ్య పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం చట్ట బద్ధంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకుండా పార్టీ పరంగా కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు వెల్తే సహించిది లేదు అని ఆయన హెచ్చరించారు.

### తెలంగాణ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**హైదరాబాద్, అక్టోబరు 16 ప్రభాతవార్త:** తెలంగాణ బాడీ బిల్డర్స్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. గత నెల సెప్టెంబర్ 28న ఎన్నికలు నిర్వహిం చి జనరల్ బాడీ ద్వారా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ బాడీ బిల్డర్స్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షు రాలిగా సుదం మాధవి, ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాస్, కార్యదర్శిగా రంజన్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా యేసప్ప ఎన్నికయ్యారు.

# శివారులో అశ్లీల జోరు

(మొదటి పేజీ తరువాయి)

వారిని మంచాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులకు పట్టుబడిన వారిలో కొంతమంది ప్రముఖులు కూడా ఉన్నారని తెలుస్తోంది.

**ప్రోత్సాహకాల పేరుతో విందు..చిందు**

విత్తనాలు, పురుగుల మందుల కంపెనీలు, ఫార్మా సంస్థలకు చెందిన డీలర్లు లక్ష్యాన్ని అధిగమిస్తే... వారికి ప్రోత్సాహకాలు ఇవ్వడం, వినోదం పంచడం కోసం ఆయా యాజమాన్యాలు రేవ్ పార్టీలు ఏర్పాటు చేస్తున్నాయి. ఇందుకోసం తెలంగాణలోని హైదరాబాద్ శివారు ప్రాం తాల్లోని ఫామ్‌హౌస్ లను ఎంపిక చేసుకుం టున్నారు. పోలీసు నిఘా లేని, జన సంచారం లేని ఫామ్‌హౌస్‌లలో అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసి, విం దులు, చిందులతో డీలర్లను ఉత్సాహపర్చేందుకు పలు సంస్థల ప్రతినిధులు నిబంధనలను అధిగమిస్తున్నారు. ఈ పార్టీలలో కొంత మంది మత్తు పదార్థాలను వినియోగిస్తున్నారు.

**విస్తుపోయే వాస్తవాలు**

జిల్లాలోని మహేశ్వరం మండలంలో రెండు రోజుల క్రితం ఒక రిసార్ట్‌లో రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రాకు చెందిన ఒక ఎరువుల కంపెనీ తమ డీలర్ల కోసం ఈ పార్టీని ఏర్పాటు చేసింది. రాచకొండ ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి మహిళలు సహా 50 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో విదేశీ మద్యం, క్యాసినో కాయిన్లు వంటివి పట్టుబడ్డాయి.

**గంజాయ్‌తో మైనర్ల ఎంజాయ్**

అదేవిధంగా మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌లో కూడా ఇదే నెలలో ఇలాంటి సంఘటన చోటుచేసుకుంది. ఈ పార్టీలో 22 మంది మైనర్లతో సహా మొత్తం 65 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు డ్రగ్స్, మద్యం వాడినట్లు పోలీసులు గుర్తించారు. కొంత మంది గంజాయి వాడినట్లు పరీక్షల్లో తేలింది. ఈ పార్టీలకు టికెట్లు విక్రయించి, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసినట్లు సమాచారం. ఇలాంటి రేవ్ పార్టీలను నిర్వహించడానికి సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్‌లు వంటి శివారు ప్రాంతాల వేదికగా యువకులు, మైనర్లతో పాటు వివిధ వర్గాల ప్రజలను లక్ష ్యంగా చేసుకుంటున్నారు.

**నాడు పబ్బులకే పరిమితం**

రెండేళ్ల కిందట వరకు హైదరాబాద్‌లోని పబ్బులు, స్టార్ హోటళ్లలోనే ఎక్కువగా రేవ్, ముజ్రా పార్టీలు జరిగేవి. జూబ్లీహిల్స్‌లోని ఓ పబ్‌లో రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఓ ఫార్మా సంస్థ తన వ్యాపారాన్ని విస్తరించుకునే క్రమంలో వైద్యులు, సేల్స్‌మెన్‌ల కోసం పబ్‌లో రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. నెల్లూరు నుంచి 20 మంది యువతులను రప్పించి వారితో అశ్లీల నృత్యాలు చేయించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు... యువతులతో పాటు రేవ్ పార్టీ నిర్వాహకులను అరెస్ట్ చేశారు. సంస్థ డైరెక్టర్, పబ్ నిర్వాహకుడిని అరెస్ట్ చేశారు. ఫార్మా సంస్థ ఏటా ఆర్గనైజర్ సాయంతో రేవ్ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. రేవ్ పార్టీకి వేదికైన పబ్‌ను సైతం పోలీసులు సీజ్ చేశారు.

**నేడు శివారుల్లోనూ జోరు**

ప్రస్తుతం రేవ్ పార్టీలు శివారు ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. శామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేశారు. నలుగురు యువతులతో పాటు ఏడుగురు యువకులను అరెస్ట్ చేశారు. పట్టుబడిన వాళ్లలో 7మంది వైద్యులూ ఉన్నారు. కీసర ఠాణా పరిధిలోని తిమ్మాయిపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ విల్లాల్లోనూ మూడు నెలల కిందట రేవ్ పార్టీని కీసర పోలీసులు బట్టబయలు చేశారు. ఓ విత్తన కంపెనీకి చెందిన మేనేజర్... తన పరిధిలోని డీలర్ల కోసం రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. 40 మంది పాల్గొన్న ఈ రేవ్ పార్టీలో 5 మంది యువతులు అర్ధనగ్న నృత్యాలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. శివారు ప్రాంతాల్లోనూ నిఘా పెంచిన పోలీసులు... రేవ్ పార్టీలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

**చీకటి పనులకోసం 'ప్రత్యేక' సదుపాయాలు**

సుదీర్ఘంగా సాగే రేవ్ పార్టీలో పాల్గొనాలంటే పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. లోపల పెద్ద శబ్దంతో సంగీతం ప్లే అవుతూ ఉంటుంది. యువత సరదాగా ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఫుడ్, కూల్‌డ్రింక్స్, ఆల్కహాల్, సిగరెట్లు కాకుండా, కొకైన్, హషీష్, చరాస్, ఎల్ఎస్‌డి, మెఫెడ్రోన్, ఎక్స్టసీ వంటి డ్రగ్స్ కూడా దొరుకుతాయని చెబుతున్నారు. కొన్ని రేవ్ పార్టీలలో సెక్స్ కోసం రూమ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలుస్తోంది.

# అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మొయినాబాద్

**మొయినాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మారిన మొయినాబాద్‌లోని కమర్షల్ ఫామ్‌హౌస్‌లు మారాయి. ఇటీవల మొయినాబాద్‌లోని పెద్దమంగళారం లోని చెర్రీవోక్స్ ఫామ్‌హౌజులో మైనర్లు మద్యం విందులు, గతంలో అగస్టు 15 న అర్ధరాత్రి మండలంలోని భాకారం గ్రామ రెవెన్యూలో ఉన్న ఎస్.కె.నేచర్ ఫామ్‌హౌజ్‌లో 52 మంది విదేశీయులు, అనుమతులు లేకుండా, రేవ్‌పార్టీతో, పోలీసులకు పట్టుబడిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించిన రేవ్‌పార్టీ జరిగి రెండు మాసాలు కాలేదు. పంచాయతీ నిర్లక్ష్యంతో ఏ నాడు ఫామ్‌హౌజ్ పై చర్యలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా ఫామ్‌హౌజ్ యజమానులపై ఎక్సైజ్, సౌండ్ పోలుషన్ కేసులయినా ఏదావిధిగా రోజు అద్దెలకు ఇస్తున్నారు. మొయినాబాద్‌లో జీవో 111కు వెతిరేకంగా పంటపోల్లాలో నిర్మాణాలు చేప్పటకూడదనే నిబంధనలు ఉన్నప్పటికి సంబందిత పంచాయతి అధికారుల మొద్దునిద్రలో ఉన్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచ్చలవిడిగా రోజుకో ఫామ్‌హౌజులు పుట్టుకొస్తున్నాయి, ఫామ్‌హౌస్‌లలో కమర్షియల్ పార్టీలు నిర్వహిస్తు, చుట్టుపక్కల గ్రామస్తులకు నిద్రలేకుండా చేస్తున్నారు. అర్ధరాత్రి వరకు మద్యం సేవించి, డీజే.సౌండ్‌లతో నిత్యం గ్రామస్తులకు కంటిమిద కునుకులేకుండా చేస్తున్నారు, బాకారం రెవెన్యూల్లోని ఎస్.కె.నేచర్ రిట్రిట్ ఫామ్‌హౌజ్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఫామ్‌హౌస్ నిర్మించి, ఇవ్వడంతో మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి లాంటి వాటితో పార్టీలు చేసుకుంటు పట్టుబడి ఫామ్‌హౌజ్ పై కేసులైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టడంలేదని స్ధానికులు వాపోతున్నారు, మొయినాబాద్‌లో నెలకు కనీసం 4 నుండి 5 రేవ్‌పార్టీల పై ఎస్‌వోటి దాడులు జరుగుతున్న పామ్‌హౌస్‌లలో రేవ్‌పార్టీలు మాత్రం ఆగడంలేదని వాపోతున్నారు,



నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణమైన భవనంలో ఫామ్‌హౌస్ నడుపుతున్న దృశ్యం

**చర్యలు తీసుకుంటాం : ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి**

ఎన్నికల అదావిడిలో ఉండి పరిశీలించలేకపోయాము, ఎన్నికల ట్రైనింగ్‌లు, డ్యూటిలు ఉండడంతో కొంత నిర్లక్ష్యం జరిగిందని, కచ్చితంగా బాకారం రెవెన్యూలో ఉన్న ఎస్.కె.నేచర్ రిట్రిట్ ఫామ్‌హౌజ్ పై చర్యలు చేపడుతామన్నారు,

**అద్దె గృహాలపై ఆంక్షలు విధించాల్సిందే : సిఐ పవన్‌కుమార్ రెడ్డి**

మొయినాబాద్‌లో విచ్చలవిడిగా నిర్మాణాలు చేప్పట్టి ఫామ్‌హౌస్‌ల్లో అడ్డుఅదుపులేకుండా, అనుమతులు లేకుండా అద్దెలకు ఇవ్వడంతో రేవ్‌పార్టీలు, మద్యం పార్టీలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు అంక్షలు విదిస్తే ఇలాంటి సంఘటలను పునారవృతం కావన్నారు. మాకు సమాచారం అందిన వెంటనే పార్టీలను నిలిపివేసి కేసులు చేస్తున్నాము, ఫామ్‌హౌస్ నిర్మానాలపై పంచాయతి అధికారులదే బాధ్యత ఉంది.

# అనంతగిరుల మాటున చీకటి దందా

(మొదటి పేజీ తరువాయి)

సర్వసాధారణంగా మారాయని.. వీటిపై పోలీసులు దృష్టి పెట్టడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా సరిహద్దు కర్నాటక, మహారాష్ట్రకు సమీపాన ఉన్నందున అంతర్ రాష్ట్ర ముఠాలకు షెల్టర్ జోన్‌గా మారింది. ఈ జిల్లాలో పెద్దగా పోలీసు నిఘా ఉండదనే నమ్మకంతో చీకటి దందాలు సాగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వికారాబాద్, పూడూరు, పరిగి, నవాబుపేట, మర్పల్లి, దారూరు, మోమిన్ పేట్, పరిగి మండలాల్లో 60 నుంచి 70 వరకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిలో కొన్నింటిలో ఇల్లీగల్ కార్యకలాపాలు నడుస్తున్నాయి. 20 రిసార్ట్‌లు ఉండగా.. అందులో ఒకటి పర్యాటక శాఖ నిర్వహిస్తుండగా ..మిగిలిన వాటిలో ఆరింటికి మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలిన వాటికి అనుమతులు లేవు. పలు రిసార్ట్‌లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఇటీవల ఒక ఫామ్ హౌస్‌ను సీజ్ చేశారు.

**ఒరిస్సా నుంచి గంజాయి రవాణా**

పదేళ్లుగా జిల్లాలో గంజాయి గుప్పుమంటోంది. ఒరిస్సా నుంచి ఇక్కడకు రవాణా అవుతోందని సమాచారం. కొడంగల్, వికారాబాద్, ధారూరు, తాండూరు పోలీసు సర్కిళ్లలో పలుచోట్ల గంజాయి పండించిన సంఘటనలు వెలుగు చూశాయి. తాండూరు, కొడంగల్, వికారాబాద్, బషీరాబాద్, మర్పల్లి తదితర పట్టణాలలో కొంతమంది యువకులు గంజాయికి బానిసలుగా మారారు. సాయంత్రం పూట క్రీడా మైదానాలలో ఎక్కువగా గంజాయి సేవిస్తున్నారని తెలిసింది. గంజాయి మత్తులో యువకులు పరస్పర దాడులకు పాల్పడుతున్నారని, దీనిపై టాస్క్‌ఫోర్స్ మరింత దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

**చాక్లెట్ రాకెట్:** తండూర్ ప్రాంతంలో ఒక వ్యక్తి గంజాయిలేని చాక్లెట్ / మిఠాయిల మధ్య గంజాయి కలిపి అమ్ముతున్న సంఘటనలు వెలుగుచూశాయి.

**పర్యాటకం ముసుగులో అగ్లీ**

వికారాబాద్ జిల్లా సౌందర్యానికి ప్రతీకగా పేరుపొందిన అనంతగిరి హిల్స్, ప్రస్తుతం పర్యాటకులతో కిటకిటలాడుతోంది. హరిత హరిత పర్వతాలు, చల్లని గాలులు, వీకెండ్ విశ్రాంతికి తగిన వాతావరణం...ఇవన్నీ కలసి ఈ టూరిస్ట్ స్పాట్‌కి పెద్ద ఆకర్షణగా మారాయి. హైదరాబాద్ నుంచి కేవలం గంటన్నర ప్రయాణం కావడంతో నగర వాసులు ఎక్కువగా ఇక్కడికి వస్తున్నారు. అయితే ఇటీవల ఈ ప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ విక్రయం జరుగుతోందని ప్రచారం చర్చనీయాంశంగా మారింది. అడవుల మధ్య ఉన్న కొందరు పర్యాటకుల పేరుతో డ్రగ్స్ లావాదేవీలు జరుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ అనుమానాల నేపథ్యంలో పోలీసులు తరచుగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

## సిపిఆర్‌పై అందరూ అవగాహన కలిపించుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిపించుకోవాలని, ఆకస్మికంగా గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాల ు రక్షించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు.గురువారం ఐడిఓసి సమావేశం హాలు నందు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ (కార్డియో పల్మోనరీ రిసిసిటేషన్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రజల జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణాపాయ స్థితి నుండి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక గుండెపోటు వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 120 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం (120:2 రేషియో) ద్వారా గుండె ను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థ ను పటిష్ఠం చేసేందుకు జిల్లాలో ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ విధానంపై గ్రామ, పట్టణాలలో అందరిలోనూ సిపిఆర్ పై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారుల ు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చేతులతో సీపీఆర్ విధానాన్ని చేసి చూపించారు. దీని ప్రాధాన్యత ు అధికారులకు వివరించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ నిఖిల్, డాక్టర్ నిరోషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు.

## అంగన్‌వాడి సెంటర్స్‌ను సందర్శించిన రాష్ట్ర బృందం



అంగన్‌వాడి సెంటర్‌ను సందర్శించి పరిశీలించిన రాష్ట్ర బృందం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాలను రాష్ట్ర బృందం సందర్శించి పరిశీలించినట్లు మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి శారద పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని అంగన్‌వాడి సెంటర్‌ను రాష్ట్ర బృందం సందర్శించి అంగన్‌వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను స్టడీ చేయటానికి రాష్ట్ర బృందం రావటం జరిగిందని ఆమె తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల్లో జరుగుతున్న పూర్వ ప్రాథమిక విద్య, అంగన్‌వాడి కేంద్రాల నిర్వాహణను వారు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి శారద, సిడిపిఓలు, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



ఓల్డ్ ఏజ్ హోమ్స్,ఆటిజం సెంటర్స్‌పై సమీక్షించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా. పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి శారద

## ఓల్డ్ ఏజ్ హోమ్‌లో రక్షణ బాధ్యతలు చేపట్టాలి

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ప్రతి ఓల్డ్ ఏజ్ హోమ్‌లలో, ఆటిజం సెంటర్స్‌లలో తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్షణ భద్రత, సంరక్షణ,రక్షణ (సేఫ్టీ) బాధ్యతలు పాటించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా స్పష్టం చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓల్డ్ ఏజ్ హోమ్స్, ఆటిజం సెంటర్స్‌పై సమీక్ష సమావేశంను ఆమె నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు

### -రైతులకు శాస్త్రవేతలు పలు సూచనలు

**అత్తాపూర్ అక్టోబరు16,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం,కోళ్ల పరిశోధనా కేంద్రం (పిఆర్ఎస్),రాజశ్రీ కోళ్ల పెంపకంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి" అనే అంశంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని డా. కృష్ణదైద, డా. డి.అనిల్ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పివిఎన్ఆర్‌టివియు విస్తరణ సంచాలకులు డా. ఎం. కిషన్ కుమార్, కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎం. మధురీ హాజరై రైతులకు కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు మరియు గ్రామీణ మహిళల ఆర్థిక అభి వృద్ధిపై సూచనలు సలహాలు ఇచ్చారు.డా. డి అనిల్ పవన్ ప్రధాన శాస్త్రవేత్త, గుడ్ల నాణ్యత మరియు రంగుల గుడ్ల ఉత్పత్తి లో దాన ప్రాముఖ్యతపై విశ్లేషణాత్మకంగా శిక్షణ ఇచ్చారు.డా. రామకృష్ణ , అసోసియేట్ ప్రొఫెసర్ (అగ్రానమీ), పెరటికోళ్ల పెంపకం లో సంప్రదాయేతర దానా వినియోగంపై ప్రయోగాత్మక వివరాలు అందించి సందేహాల నివృత్తి చేశారు.డా. వినయశ్రీ , అసోసియేట్ ప్రొఫెసర్, సాంప్రదాయ పద్ధతుల ద్వారా నాటు కోళ్ల పెంపకంపై రైతులకు శిక్షణ ఇచ్చారు.రైతులు రాజశ్రీ కోళ్ల పెంపకం ద్వారా గుడ్లు, మాంసం ఉత్పత్తితో పాటు గ్రామీణ ఉపాధి అవకాశాల విస్తరణపై అవగాహన పొందారు.డా. కృష్ణ దైద , హెడ్ ప్రధాన శాస్త్రవేత్త (పిఆర్ఎస్) మాట్లాడుతూ, రైతులు ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ఉపయోగించి కోళ్ల పెంపకాన్ని వ్యవస్థీకృత వ్యాపార సరళిలో అభివృద్ధి చేయాలని, దానివల్ల గ్రామీణ స్థాయిలో స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 60 మంది రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన బైక్, కారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**వికారాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కోటపల్లి మండలం మోత్కుపల్లి గ్రామానికి చెందిన అనంతగిరిపల్లి శ్రీనివాస్(25) పట్టణంలోని గాయత్రి ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. బుధవారం అర్ధ రాత్రి పట్టణంలోని కమలానగర్‌లో అతని స్నేహితుడిని బైక్‌పై వదిలేసి తిరిగి ఆసుపత్రికి వస్తుండగా, చెన్నారెడ్డి చౌరస్తా వద్దకు రాగానే హైదరాబాద్ నగరానికి చెందిన టీఎస్08ఈడబ్ల్యూ5555 నెంబర్ గల ఫార్చునరీ కారు అతి వేగంతో వచ్చి శ్రీనివాస్ బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు వికారాబాద్ సీఐ భీమ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ గెలుపు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** ప్రైమ్ వాలీబా ల్ లీగ్ (పీవీఎల్) సీజన్ 4లో ఆతిథ్య జట్టు హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ పుంజుకుంది. గురువారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో గోవా గార్డియ న్స్‌పై 1513, 2018, 1517, 1519తో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ అదిరే విజయం సాధించింది. ఎటాక్, డిఫెన్స్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ సూపర్ సర్వ్‌లు, కళ్లు చెదిరే స్పైక్‌లతో దండెత్తింది. గ్రూప్ దశలో రెండో విజయం ఖాతాలో వేసుకున్న బ్లాక్‌హాక్స్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి ఎగబాకింది. బ్లాక్ హా క్స్ స్పైకర్ యుడి యమమోటో ఫ్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు.

## కరెంటు షాక్‌తో యువకుడు దుర్మరణం

### - మరో యువకుడి పరిస్థితి విషమం

**నార్సింగి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** కరెంటు షాక్‌తో ఓ యువకుడు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందగా, మరో యువకుడి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... లంగర్‌హౌస్‌కు చెందిన ఓ వ్యక్తి గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం పెద్దమ్మ కాలనీలో డి మజిల్ డెన్ జిమ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చేయిస్తున్నా డు. ఇక్కడ పని చేసేందుకు గుడిమల్కాపూర్‌కు చెందిన శివ(23), గంధంగూడ హిమగిరి కాలనీకి చెందిన శివ(23) లు వచ్చారు. ఇనుప స్టాండ్‌ను పైకి లేపుతుండగా పైనున్న హైటెన్షన్ వైర్ తగిలింది. ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్‌కు గురై హిమగిరి కాలనీకి చెందిన శివ సంఘటనా స్థలం లోనే అందరూ చూస్తుండగానే చనిపోయాడు. మరో శివను స్థానికులు కర్ర సహాయంతో పక్కకు తొలగించా రు. అతను కదులకుండా పడిపోవడంతో గిరి అనే స్థానికు డు సీపీఆర్ చేశాడు. కొంత సమయానికి కళ్లు తెరిచాడు. కానీ పరిస్థితి విషమంగానే ఉంది. ఇతడిని చికిత్స నిమి త్తం, మృతుడి దేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని యా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాణం తీసిన వేగం

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ బ్రిడ్జి వద్ద ఉన్న మర్రి చెన్నారెడ్డి విగ్రహం సమీపంలో వికారాబాద్ నుంచి హైదరాబాద్ వైపు ఎదురుగా వెళ్ళుతున్న ఫార్చునర్ కారు అతివేగంతో వచ్చి బైకును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలోనే తన కుమారుడు చనిపోయాడని తండ్రి అంతయ్య కుటుంబీకులు రోధించారు. గ్రామంలో అందరితో కలిసి మెలిసి తోటి స్నేహితులు ఉండే వాడని తల్లిదండ్రులు రోధించారు గ్రామస్థులు శ్రీను మృతి చెందడం బాధకారం అని కుటుంబీలు రోధిస్తుండంతో అందరు కన్నీటిపర్యాంతమైయ్యారు.

## కాపలదారును కరిచిన పెంపుడు కుక్క

### - యజమానురాలిపై కేసు నమోదు

**జూబ్లీహిల్స్, అక్టోబరు 16, ప్రభాతవార్త:**

పెంపుడు కుక్క కరిచి ఒక కాపలదారుకు తీవ్ర గాయాలు కావడంతో పెంపుడు కుక్క యజమానిపై కేసు నమోదైన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకొంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 72లోని వీధి నంబరు 5లో నివసించే శ్రీలక్ష్మి అనే మహిళ రాత్రి 7 గంటల ప్రాంతంలో తన పుఎంపుడు కుక్కను తీసుకొని బయటకు వాకింగ్‌కు వచ్చింది. అదే సమయంలో అక్కడే ఓ ఇంటికి కాపలదారుగా ఉన్న శైలేష్ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆ కుక్క అతనిపై దాడి చేసింది. దీంతో అతనికి తీవ్ర గాయాల య్యాయి. పెంపుడు కుక్క యజమానురాలి నిర్లక్ష్యం కారణమంటూ శైలేష్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కుక్కను బ్లూ క్రాస్ సొసైటీకి అప్పగించారు. యజమానురాలిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బంద్‌కు సహకరించాలి

### జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్

**వికారాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఈ నెల 18న జరుగబోయే బీసీ బంధుకు ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్ అన్నారు. ఇందులో భాగంగా గురువారం వికారాబాద్ పట్టణంలోని వ్యాపార సంస్థల సంఘాల ు, విద్యాసంస్థల యజమా నుల ను కలిసి బంద్ విజయవంతం చేయాలని బిసి నాయకులతో కలిసి వినతిపత్రాలు ఇచ్చారు.

IN THE COURT OF THE HON'BLE
III ADDL.DISTRICT JUDGE
RANGA REDDY DISTRICT
AT :: L.B. NAGAR
O.S.No. 124 OF 2025

BETWEEN
Manchikanti Narsimha ...Plaintiff
AND
Gutta Vijay Choudary & 2 others ...Defendants

To,
1.Gutta Vijay Choudary, S/o. G.S. Venkateshuara Rao, Aged about 44 years, Occ: Business, R/o Flat No. 305 Swaraj Arcade, ICRSAT Phase -2. Opp. Sai Model School, Old Bowenpally, Tirumalagiri, Hyderabad
And also at: Flat No. 802 HIG 9 th Block, Chitrapuri Colony, Hyderabad 500 089
2. Surla Pooja, D/o S Naga Bushanam, Aged 33 years Occ : Business, R/o 2-4-692/5, New Nagole Colony, Nagole Saroornagar, Ranga Reddy District Hyderabad 500035

That the Plaintiffs have instituted the above suit against you in the above said Hon,ble Court seeking for the relief of Specific performance of Agreement of Sale Dated 23.03.2022 pertaining to the suit schedule property it., Plot No.67/ Western admeasuring 260 Sq. Yards out of 300 Sq.yards in Sy No.421, situated at Pasumamula village, Abdullapurmet Mandal, Ranga Reddy District and the same is stood posted to 31.10.2025 for your appearance. Hence, both of you are hereby informed to attend the above suit either in person or through your counsel duly instructed by 10.30 a.m., on 31.10.2025 Otherwise, the matter will be decided exparte. By order of the Court.

(GAJJALA VENKATA REDDY)
ADVOCATE
Plot No. 34/B, H.No.11-13-806, Road No.2, GREEN HILLS Colony Kothapet, Hyd 500102.
Mobile No. 9989286688



గాయల గురైన విద్యార్థిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# ప్రసన్నకు ఎమ్మెల్యే రూ.5 వేలు ఆర్థిక సాయం

## గాయాలకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే

**తలకొండపల్లి అక్టోబరు 16, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయ పల్లి గ్రామానికి చెందిన మద్దిగట్ల ప్రసన్న ఈనెల 13న పాఠశాల నుంచి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై గాయాల పాలయింది. ప్రసన్నకు చెయ్యి ప్యాక్చర్ కావడంతో హైదరాబాదులోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా గురువారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గాంధీ ఆసుపత్రికి వెళ్లి ప్రసన్నను పరామర్శించారు. ప్రసన్నకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే కోరారు. అనంతరం వ్యక్తిగతంగా రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి వ్యక్తిగతంగా 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులోని తన స్వగృహంలో మండలంలోని కొంతమందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ ఎంపిటిసి అంబాజీ వెంకటరెడ్డి తదితరులున్నారు.

# తాండూరులో వంటగ్యాస్ కొరత

**తాండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** తాండూరులో కొంతకాలంగా వంటగ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. వినియోగదారులు ఆన్‌లైన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న రెండు రోజుల్లోనే సరఫరా చేయాలి. కానీ మాధుర్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది సకాలంలో సరఫరా చేయడం లేదని వాపోతున్నారు. చెన్గేష్‌పూర్‌లో ఉన్న గోదాం వద్ద వినియోగదారులు ఖాళీ సిలిండర్లతో క్యూలో నిలుచుంటున్న పరిస్థితులు నిత్యం ఎదురవు తున్నాయి. గతంలో రెగ్యులర్‌గా గ్యాస్ సరఫరా చేసినా మూడు నెలలుగా సక్రమంగా పంపిణీ చేయడం లేదని వాపో తున్నారు. ఇదే విషయమై నిర్వాహకులను ప్రశ్నించగా దాటవేత ధోరణి ప్రదర్శిస్తు న్నారని వినియోగదారులు అంటున్నారు. దీనిపై అధికారులు తగిన చర్య తీసుకోవాలని వినియోగదారుడు శాంతుకుమార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



ఖాళీ సిలిండర్లతో వినియోగదారులు

# శబరిమలైకి అయ్యప్ప స్వాముల పాదయాత్ర..

**షాద్‌నగర్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** స్వామి అయ్యప్ప సేవలో మాలధారణ వేసిన భక్తులు శబరిమలైకి పాదయాత్రతో బయలుదేరారు. స్థానిక శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తులకు గురుస్వామి శ్రీ గిరీష్ సతీషన్ నాయర్ ఇరుముడులు కట్టి వారిని సాగనంపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమ్రోగింది. భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. స్వాములు నిఖిల్ స్వామి, ప్రశాంత్ స్వామి, మహేందర్ స్వామి, రోహిత్ స్వామి, మణి స్వామి పాదయాత్రకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీకేర రమేష్, మల్లేష్ స్వామి, శ్రీను స్వామి, సిద్ధాల శ్రీనాథ్ తదితరులతో ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



శబరిమలకు పాదయాత్రగా బయలుదేరుతున్న అయ్యప్ప భక్తులు

# కీసర ప్రభుత్వ పాఠశాలలో సిపిఆర్‌పై అవగాహన సదస్సు

**కీసర, అక్టోబరు16, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు సిపిఆర్‌పై గురువారం అవగాహన సదస్సును కీసర 108 సిబ్బంది తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారంగా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సంస్థ ఆద్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో కార్డియాక్ అరెస్ట్ అయిన వారికి సిపిఆర్ ఎలా చేయాలో, ఎమర్జెన్సీ సేవలు రోడ్ యాక్సిడెంట్, పాము కాటు గర్భిణీ స్త్రీలకు 108ను ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి శివ నాగేశ్వర్‌రావు, పైలట్ ప్రభాకర్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయులు రాంరెడ్డి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



కీసర ప్రభుత్వ పాఠశాలలో సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న 108 సిబ్బంది

# డిసిసి అధ్యక్ష రేసులో శ్రీనివాస్ గౌడ్

**కడ్తాల్, అక్టోబరు 16, ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు గా తనను అవకాశం కల్పించాలని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ( మైసిగండి శ్రీను) ఏఐసీసీ పరిశీలకులకు, పీసీసీ నాయకులకు ప్రస్తుత డీసీసీ అధ్యక్షులకు దరఖాస్తు చేసుకున్నారుకడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ (మైసిగండి శ్రీను) గత నాలుగు తరాలుగా తమ కుటుంభం కాంగ్రెస్ లో ఉండడం శ్రీనివాస్ గౌడ్‌కరడు గట్టిన కాంగ్రెస్ వాదిగా క్రమశిక్షణ కలిగిన సీనియర్ నాయకునిగా సిన్సియర్ గా పార్టీ లో ఎన్ని అటుపోట్లు ఎదురైన 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో 1994 నుండి ఎన్ ఎస్ యు ఐ నాయకునిగా, మండల యూత్ కాంగ్రెస్ నాయకునిగా, తాలూకా యూత్ కాంగ్రెస్ నాయకునిగా, యువజన సంఘాల సమైక్య అధ్యక్షునిగా, గ్రామ, మండల కాంగ్రెస్ నాయకునిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించి2006 నుండి 2011 వరకు మైసిగండి ఏకగ్రీవ ఎంపీటీసీ ఎన్నికయ్యాను 2012 నుండి 2014 వరకు ఉమ్మడి అమనగల్, కడ్తాల్ మండలాలకు పిఏసిఎస్ చైర్మన్ అయ్యాను 2014 నుండి 2018 మళ్ళీ రెండవ సారి మైసిగండి ఏకగ్రీవంగా ఎంపీటీసీ అయ్యాను ప్రతి ఎంపీ, ఎమ్మెల్యే ఎలక్షన్ లలో కాంగ్రెస్ పక్షాన నిలబడి గెలిపించడం.....ఎంతో మందిని సర్పంచ్ లుగా, ఎంపీటీసీ లుగా, ఎంపీపీ లుగా, జడ్పీటీసీ లుగా పిఏసిఎస్ డైరెక్టర్లు, చైర్మన్ లుగా గెలిపించడం 1994 నుండి 2004 వరకు ఎన్ ఎస్ యు ఐ , యూత్ కాంగ్రెస్ లో పబిచేశారు, 2004 నుండి 2014 వరకు మండల కాంగ్రెస్ లో పని చేశారు, 2014 నుండి 2017 వరకు అమనగల్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు 2017 నుండి ఇప్పటి వరకు టీపీసీసీ సభ్యులు 8 సంవత్సరాలు గా పని చేస్తున్నాను సి డబ్ల్యూ సి సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి గారి నేత్రుతవ్యం లో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి గారి సహకారం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తో ఉన్న పరిచయం తో అయన ఆశీస్సులతో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నాకు డీసీసీ అధ్యక్ష పదవి రావాలని పార్టీలో నమ్మకస్తుడుగా, క్రమశిక్షణ కలిగిన నాయకునిగా, పార్టీ విధివిధానలతో ముందుకెళ్తున్న నాకు డీసీసీ ఇవ్వాలని కోరుకుంటున్నాను.



శ్రీనివాస్‌గౌడ్

# అందరి అభిప్రాయ సేకరణతోనే డిసిసి ఎన్నిక

## ఏఐసీసీ ఇంచార్జ్ సూరజ్‌సింగ్ ఠాగూర్

**తాండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** అందరి అభిప్రాయ సేకరణతో.. ప్రజాస్వామ్య బద్ధంగా డిసిసి ఎన్నిక చేపట్టడం జరుగుతుందని ఏఐసీసీ ఇంచార్జ్ సూరజ్‌సింగ్ ఠాగూర్ తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ఆదేవాల మేరకు డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సూచనలతో తాండూరు ఎమెమ్మల్య బుయ్యని మనోహర్‌రెడ్డి ఆద్వర్యంలో తాండూరు పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో తాండూరు పట్టణంతో పాటు తాండూరు, పెద్దెముల్ మండలాల నాయకులతో, వెంకోబా ఫంక్షన్ హాల్‌లో యాలాల, బషీరాబాద్ మండలాల నాయకులతో సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను స్వీకరించారు. తాండూరు నియోజకవర్గం నుండి ధారాసింగ్, ఉత్తంచంద్, శంకరప్ప డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం బూత్ స్థాయి కార్యకర్తలతో ఏఐసీసీ ఇంచార్జ్ సూరజ్‌సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ.. పార్టీ బలపర్చుడంలో ప్రతి కార్యకర్త కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి నుండి బెల్లయ్య నాయక్, ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్, ఆర్యవైవ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకుంటున్న నేతలు.

# అక్రమ ఇసుక ఫిల్టర్లు ధ్వంసం

**తలకొండపల్లి, అక్టోబరు 16, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న కృత్రిమ ఇసుక ఫిల్టర్లను రెవెన్యూ అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. వ్యాపారులు ఇసుక ఫిల్టర్ల ద్వారా కృత్రిమ ఇసుకను తయారు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై ఎ.శ్రీకాంత్, ఆర్ఐ శ్రావణ్, పోలీస్ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకంఠ మహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన



ప్రతాప సింగారంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప సింగారంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగూరి శివశంకర్, మాజీ ఉప సర్పంచ్ అబేదా బేగం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బద్దంకుమార్, నాయకులు బోక్కా ప్రభాకర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు నిధులు కేటాయించండి..

## యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి, దామోదర్ యాదవ్

**షాద్‌నగర్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** సదర్ ఉత్సవాలను అధికారిక పండుగగా ప్రభుత్వం గుర్తించడం చాలా సంతోషకరమని, అయితే ప్రభుత్వం ఈ ఉత్సవాల నిర్వహణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ అన్నారు. స్థానిక యాదవ్ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దీపావళి తర్వాత యాదవ సంఘం నాయకులు, యాదవ సోదరులు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పండుగ సదర్ ఉత్సవం అని ఆయన పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన హైదరాబాదు ఇందిరా పార్కులో జరిగే సదర్ ఉత్సవాలను బతుకమ్మ ఉత్సవాలు, బోనాల ఉత్సవాల తరహాలోనే భారీ ఎత్తున నిర్వహించడం సంతోషకరమన్నారు. అయితే సదర్ ఉత్సవాలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉత్సవాల నిర్వహణకు వెంటనే రూ. 10 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక్కో వేదికకు రూ. ఐదు లక్షలు, ఊరేగింపుల నిర్వహణకు మూడు లక్షల చొప్పున నిధుల మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సదర్ ఉత్సవాలకు సంబంధించి ప్రభుత్వం కమిటీలతో సమావేశం ఏర్పాటు చేయాలని, కమిటీలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయాలని అన్నారు. అదేవిధంగా ఉత్సవాలకు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వమే రూపొందించాలని ఆయన కోరారు. యాదవుల ప్రతిష్ట పెంచేలా అత్యంత భారీ ఎత్తున జరిగే ఈ కార్యక్రమానికి యాదవ సంఘం నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంజన్ యాదవ్, కేశవులు యాదవ్, తిరుమల యాదవ్, సాయి కుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దామోదర్ యాదవ్

# కొడంగల్‌లో బంద్ విజయవంతం

## స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్థులు

**కొడంగల్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించ వద్దని కెడిపి జేఏసీ అద్వర్యంలో గురువారం కొడంగల్‌లో చేపట్టిన బంధ్ విజయవంతమైంది. కెడిపి, జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన బంద్‌కు పట్టణంలోని వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి తమ సంఘీభావం తెలిపాయి. ఉదయం నుంచే పట్టణంలోని వ్యాపార దుకాణాలు, మూతపడ్డాయి, అలాగే పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు బంద్ చేసి ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని వినాయక్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్లేకార్డులతో శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కెడిపి, జేఏసీ కన్వీనర్ లక్ష్మీనారాయణగుప్త, కోకన్వీనర్‌లు గంటి సురేష్‌కుమార్, ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు, దామోదర్‌రెడ్డి, మధుసుదన్‌యాదవ్ తదితరులు మాట్లాడుతూ కొడంగల్ నుండి ఎమ్మెల్యేగా కొనసాగున్నప్పటి నుండి కొడంగల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రస్తుతం ఇతర ప్రాంతాలకు తరలిండచం చూస్తుంటే ఈ ప్రాంతం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధి అర్దమవుతుందని అన్నారు. కొడంగల్ ప్రాంతం అనేక రోజులుగా వెనుకబాటుకు గురవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అనేక ఆశలతో ఉన్న కొడంగల్ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ ప్రాంతానికి తీసుకు వస్తామన్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఈ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని కోరారు. కొడంగల్‌లోనే మెడకల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తే ఎప్పట లాగే గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామన్నారు. ఈ ప్రాంతం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అభివృద్ధికి నోచుకోకపోతే కొడంగల్ పరిస్థితి ఎప్పటికి మారదన్నారు. మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలతో పాటు అనేక పరిశ్రమలు తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. వారం రోజులుగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నా ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రకటన రాకపోవడం చూస్తుంటే ఈ ప్రాంత ప్రజల మనోభావాలతో అవసరం లేదా అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన రావాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుస్స చంద్రయ్య, నవాజ్, రమేష్‌బాబు, వెంకట్‌రాంరెడ్డి, మాసాని వెంకటయ్య ,అనిల్, ప్రవీణ్ ,పవన్ లాహోటి, శాంతికుమార్, భీమ్‌రాజ్, రవీందర్‌నాయక్, మురళీధర్‌రెడ్డి, నాజర్, సూర్యానాయక్, ఓంప్రకాష్, భాను పాల్గొన్నారు.



కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న కెడిపి జెఎసి నాయకులు



కొడంగల్‌లో బంద్‌లో పాల్గొన్న వ్యాపారస్థులు

# వాహనాల తనిఖీలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## ..మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి



వాహనాల తనిఖీలను పర్యవేక్షించిన మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి. పాల్గొన్న శామీర్‌పేట సిఐ శ్రీనాథ్,

**శామీర్‌పేట, అక్టోబరు16, ప్రభాతవార్త:** వాహనాల తనిఖీలకు ప్రతి ఒక్కరు సహకరించాలని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి సూచించారు. తూంకుంట రాజీవ్‌రహదారి దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలను మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి పర్యవేక్షించారు. గురువారం సాయంత్రం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ తనిఖీలను డిసిపి కోటిరెడ్డి సందర్శించి పర్యవేక్షించి పరిశీలించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ఎస్ఐలు దశరథ, ఎఎస్ఐలు రమేష్, మరి కొందరు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**తలకొండపల్లి ,అక్టోబరు 16, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మీసాల జంగమ్మ(60), గురువారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన జంగమ్మ మృతి చెందడంతో గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ యాదయ్య, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్ లు పరామర్శించి ఉపలా ట్రస్ట్ నుంచి రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ మాజీ ప్రజా ప్రతినిధులు యాదయ్య, దుర్గాపురం యాదయ్య శ్రీశైలం జానయ్య ఆంజనేయులు రామయ్య కాకి రాము దుర్గాపురం యాదయ్య శ్రీశైలం జానయ్య ఆంజనేయులు రామయ్య కాకి రాము తదితరులు పాల్గొన్నారు.

**చుక్కాపూర్‌లో..**

తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన దాసరి పోచమ్మ ఈనెల 9న మృతిచెందారు. మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య గురువారం పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి ద్వారా 3000 రూపాయలు, ఏం రెడ్డి పాండురంగారెడ్డి 5000 రూపాయలు, దాసరి కిష్టమ్మ 1000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ నరసింహ కడారి యాదయ్య, రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.



# బిఆర్ఎస్ నాయకుడి వర్ధంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ నాయకుడు బద్దం జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి నర్సింహరెడ్డి రెండో వర్ధంతి వేడుకలు గురువారం పోచారంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నర్సింహరెడ్డి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. వర్ధంతి వేడుకలకు మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, ఫీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు బద్దంమమతజగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఓ. వెంకటేశ్ గౌడ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, సింగిల్ విండో డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్లను సందర్శించిన అధికారులు

**మేడ్చల్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** భవిష్యత్ విద్యుత్ అవసరాల దృష్ట్యా రానున్న వేసవికి చేపట్టవలసిన ముఖ్యమైన పనులను పర్యవేక్షించడానికి గాను ఎస్‌పిడిసిఎల్ మేడ్చల్ జోన్ చీఫ్ ఇంజనీర్ కామేష్, సూపరెండెంట్ ఇంజనీర్ రవికుమార్, ట్రాన్స్‌కో సిఈ చిరంజీవి, ఎస్ఈ హరిప్రసాద్ రావు సంయుక్తంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో గల 220 కేవీ, 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లల్లో ముఖ్యమైన అభివృద్ధి పనులు చేపట్టటానికి ప్రణాళిక అనుగుణంగా పలు సుచనలు, మార్గదర్శకాలు చేశారు. డీఈ లు శ్రీనాథ్ రెడ్డి, జాన్ పోతురాజు, జ్ఞానేశ్వర్, ఏడీఈలు రాజమల్లేష్, అశోకరావు, ఏఈలు విజయ్ కుమార్, రాంబాబు, మోలాలి, రాఘవేంద్రరావు, వెంకట్ నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కండ్లకోయలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన అధికారులు

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**మేడ్చల్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** మేడ్చల్ తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ భూపాల్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టంపై తహసిల్దార్ వివరించారు. ప్రభుత్వ పనులు, పథకాలు, నిధులు తదితర విషయాలను సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరు అడిగి తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిప్యూటీ తాహసిల్దార్ అనూషరెడ్డి, సిబ్బంది, టీం ఫర్ గుడ్ గవర్నెన్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు తలారి చందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గుప్తా, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్ భూపాల్

# జూబ్లీహిల్స్ బరిలో నిరుద్యోగులు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్ ఎన్నికల బరిలో నిలిచేందుకు నిరుద్యోగులు సన్నదమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిన కారణంగా ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇవ్వ కుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పే దిశగా ఎన్నికల బరిలో నిలిచి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచా రం చేయడానికి కదిలి వస్తున్నామన్ని నిరుద్యోగి అస్మా తెలిపారు. జీవో నం 46, జీవో నం 29, జీవో నం 108 తదితర అంశాలలో ఉన్న అన్యాయాలు తొలగించకుండా గ్రామీణ ప్రాంత అభ్యర్థులకి న్యాయం చేయలేని ఈ ప్రభు త్వం ప్రజలకి హానికరం కాబట్టి జూబ్లీహిల్ ఇప్పుడు వాళ్ళ మాయమాటలకు ప్రజలు లొంగవద్దు అని కాంగ్రెస్ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయొద్దని చేతులెత్తి జూబ్లీహిల్స్ ప్రజలని వేడుకుంటున్నాం అన్నారు. ఈ సమావేశంలో ఓయూ జేఏసీ ఇంద్ర నాయక్, జనార్దన్, అస్మా, నవీన్, వెంకట్, శంకర్, శింబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జెహెచ్‌పిఎస్‌లో సైబర్ భద్రత్రపై ముగిసిన అవగాహన శిబిరం

**జూబ్లీహిల్స్, అక్టోబరు 16, ప్రభాతవార్త :**

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జెహెచ్‌పీఎస్)లో సైబర్ సెక్యూ రిటీపై నిర్వహించిన మూడు రోజుల అవగాహన కార్యక్ర మం గురు వారం ముగిసింది. 7, 8, 9 తరగతుల విద్యా ర్థులకు అవ గాహన కల్పించేందుకు కేపీఎంజీ సహకారంతో నిర్వహిం చారు. డిజిటల్ ప్రపంచాన్ని సురక్షితంగా, బాధ్య తాయుతంగా నావిగేట్ చేయడానికి అవసరమైన జ్ఞా నం, ఆచరణాత్మక వ్యూహాలతో సన్నదం చేయడానికి ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఆన్‌లైన్ బెదిరింపులు, వ్యక్తిగత డేటా వినియోగం, పాస్‌వర్డ్ రక్షణ, ఫిషింగ్ స్కా మ్‌లు, సైబర్ బెదిరింపు, డేటా గోప్యత, సోషల్ మీడియా ప్రమాదాలు, సురక్షిత బ్రౌజింగ్ తదితర అంశాలను నిపుణులు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# హోండా యాక్టివా స్కూటీ అపహరణ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఇంటి ముందు నిలిపిఉన్న హోండాఆక్టివా వాహనం అపహరణకు గురైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో బంగారు చంద్రశేఖర్ ఈనెల 8న తన ఇంటి ముందు హోండా ఆక్టివా బైక్ (టిఎస్08జెడబ్ల్యు-7743)ను పార్కు చేశాడు. ఉదయం లేచి చూసే సరికి బైక్ కనిపించలేదని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని బాధితుడు చంద్రశేఖర్ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## మేకగూడలో విద్యార్థులకు సైకిళ్లు అందజేత

**నందిగామ, అక్టోబరు16 ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం మైక్రోసాఫ్ట్ యునైటెడ్ వే హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పాఠశాలకు స్టెమ్ ల్యాబ్, పిట్టలగూడ, సంఘీగూడ చలివేంద్రగూడ నుండి వచ్చే విద్యార్థులకు 31 సైకిళ్లు అందజేశారు. ప్రైమరీ స్కూల్ కు టీవీతోపాటు లాప్టాప్, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ , ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ ,మైక్రోసాఫ్ట్ కమ్యూనిటీ అఫైర్స్ అధిపతి చందన, విడబ్ల్యూహెచ్ సీనియర్ మేనేజర్ అదితి, మేనేజర్ మహేశ్వరి, నాయకులు బందారు రాజు ముదిరాజ్, ఆంజనేయులు, నరసింహ తదితరులు ఉన్నారు.

## కిశోర బాలికలు శరీర మార్పులపై అవగాహన కలిగి ఉండాలి

### వెల్స్పన్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ కె.సురేఖ

**షాబాద్, అక్టోబరు16 ప్రభాతవార్త :** కిశోర బాలికలు తమ శరీర మార్పులపై అవగాహన కలిగి ఉండాలని వెల్స్పన్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ శ్రీమతి కె. సురేఖ అన్నారు. వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిసిటి వారి సహకారం తో కేజీబీవీ షాబాద్ స్కూల్ లో 6వ, 7వ కోశోర బాలికలకు ఆరోగ్యం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ ఆరోగ్యంపై కిషోర్ బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పి సిటీ సిబ్బంది, వెల్స్పన్ సిబ్బంది పాల్గొన్నారు.



కిశోర బాలికలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తున్న వెల్స్పన్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ సురేఖ



## అందరూ భక్తి భావం అలవర్చుకోవాలి

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కడ్తాల్,అక్టోబరు16 ప్రభాతవార్త :** మండలం పరిధిలోని బాలాజీ నగర్ తండాలోరాందడియ దేవాలయ ప్రాంగణంలో హాథీరాం మహారాజ్ మఠం పరిరక్షణ కార్యక్రమానికి మద్దతుగా ఏర్పాటు చేసిన బోగ్ బండార్ కార్యక్రమంలో టాస్క్ సీఈవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో గొప్ప ప్రాచీన ప్రసిద్ధి గాంచిన గిరిజనుల ఆరాధ్యులు హాథీరాం బాబా మఠానికి సంబంధించిన వివిధ వార్తల నేపథ్యంలో మఠం పరిరక్షణకై గిరిజన సోదరులు ఈనెల 18వ తారీఖు తిరుపతిలో తలపెట్టిన భోగ్ బండార్ కార్యక్రమం విజయవంతమై, హాథీరాం మహారాజ్ మఠం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాలని,హాతీరాం మహారాజ్ ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు, ఆలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, దశరథ్ నాయక్ ను పూలమాలలు శాలులతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బిచ్యా నాయక్,నరేందర్ నాయక్,శివాజీ, రచ్చ శ్రీరాములు,రాజు నాయక్,రెడ్య నాయక్, జైపాల్,రమేష్,రామునాయక్,పాండు,గణేష్,బధ్య లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు,మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ ప్రిన్సిపాల్‌కు బెస్ట్ టీచర్ అవార్డు

**కొడంగల్ రూరల్, అక్టోబరు 16 (ప్రభాతవార్త):** డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ నరేశ్‌రాజ్ అందుకున్నారు. లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్స్ అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్రభారతితో ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన ఆచార్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్.రెడ్డి చేతుల మీదుగా నరేశ్‌రాజ్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు, ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫార్మసీ ఆఫీసర్ సమస్యలు పరిష్కారిస్తా : సిఎం హామీ

**బేగంబజార్,అక్టోబర్ 21ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వా రా పరీక్షలు వ్రాసిన ఫార్మాసి ఆఫీసర్‌కు వెంటనే ప్రొవిజ నల్ మెరిట్ లిస్ట్ రిలీజ్ చేసి అర్హత పొందిన వారికి వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలి,104 సర్వీస్‌లో పని చేసిన ఫార్మాసి ఆఫీసర్స్ అందరికి ఏప్రిల్ 2025 నుండి కంటిన్యూయేషన్ ఇచ్చి వెంటనే ఏడు నెలల వేతనా లు ఇవ్వాలని,క్లీయర్‌వెకెన్సీ పోస్ట్ అడహాక్ ప్రమోషన్ ఇవ్వా లి,ఫార్మాసి ఆఫీసర్స్‌కు విపరీతమైన పనిబారం, ఉన్నందు న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ముగ్గురు ఫార్మా సిస్టులను నియమించాలి,నూతనంగాఏర్పాటు చేసిన 23 జిల్లాలోని ఫార్మాసి స్టోర్స్ లలో,వ్యాక్సి న్ స్టోర్స్, మలేరి యా,లెప్రసీ స్టోర్స్ లలోజిల్లా ఫార్మాసి ఆఫీసర్స్ ఫోస్టను మంజూరు చేయాలని కోరారు.

# నిర్మించారు..వదిలేశారు

## నిరుపయోగంగా కంపోస్ట్ యార్డ్

**నందిగామ, అక్టోబరు 16 ప్రభాతవార్త :** అందరికీ ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రతలో భాగంగా తడి పొడి చెత్తను సేకరించి ఎరువులు తయారు చేసేందుకు అప్పట్లో బిఆర్ఎస్ ప్రభుత్వం కంపోస్ట్ యార్డ్ లను ఊరూర నిర్మించింది.మేకగూడ నుండి చలివెంద్రిగూడ వెళ్లే దారిలో లక్షలు వెచ్చించి నిర్మించి వదిలేశారు. పిచ్చి మొక్కలతో నిండి , మద్యం ప్రియులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రామచంద్రనాయక్ ను అడగగా ఎలక్షన్ ప్రక్రియలో భాగంగా బిజీగా ఉన్నామని రెండు, మూడు రోజుల్లో ఉపయోగంలోకి తెస్తామని చెప్పారు.



నిరుపయోగంగా ఉన్న కంపోస్ట్ యార్డ్

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

### సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి



ఏట్లఎర్రవల్లి గ్రామంలో బోరుబావిని తవ్విస్తున్న సురేందర్ రెడ్డి

**షాబాద్, అక్టోబరు16 ప్రభాతవార్త :** గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కరించేందుకు గురువారం బోరు బావిని ఆయన తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ నీరు సరఫరా లేని సమయంలో గ్రామంలో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యను పరిష్కరించేందుకు బోరుబావిని తవ్వించినట్లు చెప్పారు. అలాగే మండలంలోని రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు, రైతులు ఇబ్బందులు పడకుండా సర్దార్ నగర్ మార్కెట్ యార్డులోని ధాన్య కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి మద్దతు ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు,ఉన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయరంగంలో అధిక లాభాలు

### అకిన్ అనలిటిక్స్ డైరెక్టర్ హెచ్ఆర్ ఎన్.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ అమృత్‌రాజ్

**షాబాద్, అక్టోబరు16 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో వ్యవసాయం చేయడం ద్వారా సరైన సమయంలో సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన అధిక లాభాలు పొందవచ్చునని అకిన్ అనలేటిక్స్ డైరెక్టర్ హెచ్ ఆర్ ఎన్.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ అమృత్ రాజ్ లు అన్నారు. షాబాద్ మండల పరిధిలోని రేగడి దోస్వాడ గ్రామంలో సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం రైతులను ఉద్దేశించి శుక్రవారం అకిన్ అనలేటిక్స్ హైద్రాబాద్ వారి డ్రోన్ ద్వారా పంటలలో పురుగు మందులు, తెగుళ్ల మందు, ఎరువుల పిచికారీ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరి జ్ఞానంతో వ్యవసాయంచేయడంతో అధిక లాభాలు గడించడంతో పాటు, సమయాన్ని, ఖర్చులను ఆదా చేసుకోవచ్చని అన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో పంటల ను కాపాడి మంచి దిగుబడి పొందే అవకాశం ఉంటుందన్నారు. స్ప్రేయర్లతో గంట నుంచి 2 గంటల సమయం పట్టేది, డ్రోనర్ తో 5నుంచి 6 నిమిషాల్లో స్ప్రేయింగ్ పూర్తవుతుందని తెలిపారు. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానంతో పురుగుమందుల వ్యయం, శ్రమ ఖర్చు తగ్గిస్తుందని. ప్రభావ వంతంగా, ఏకరీతిలో పురుగుమందులను పిచికారీ చేయవచ్చు అన్నారు. రైతుల అధునాతన వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో చీఫ్ అకడమిక్ ఆఫీసర్ డా. కె.రాజేంద్ర ప్రసాద్, డ్రోన్ ఫైలెట్స్ ఏం. పవన్, కె. మనోజ్ కుమార్, ఎన్. దిలీప్ కుమార్, రైతులు, ప్రవీణ్ మాధవ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, చంద్ర రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మరియు , మల్లారెడ్డి గూడ, తిరుమల్పూర్, ముద్దెంగూడ , మిట్టకంకల్, బొబ్బిలిగామ, రైతులు పాల్గొన్నారు.



డ్రోన్ స్ప్రేయర్ పై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



పూడూరు మండలం అంగడి చిట్టంపల్లిగేట్ వద్ద ఆర్అండ్‌బి రోడ్డును పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ హర్ష్చౌదరి తదితరులు

## డబుల్‌రోడ్డు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు

### ట్రైనీ కలెక్టర్ హర్ష్చౌదరి

**పూడూరు, అక్టోబరు16 ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లిగేట్ నుండి చెన్‌గోముల్ వరకు గతంలో నిర్మించిన కిలోమీటరున్నర రీబిటిరోడ్డును గురువారం వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్ష్చౌదరి పరిశీలించారు.ఈ సందర్భంగా రూ.50 లక్షల నిధులతో నిర్మించిన ప్యాచ్ వర్కులను ఏమేరకు చేపట్టారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా అంగడి చిట్టంపల్లిగేట్ నుండి చెన్‌గోముల్ వరకు డబుల్‌రోడ్డు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ శ్రీధర్‌రెడ్డి,పంచాయతీరాజ్ ఈఈ ఉమేష్,ఏఈలు మహేష్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దాడిలో గాయపడ్డ వ్యక్తి మృతి

**మొయినాబాద్, అక్టోబరు16 ప్రభాతవార్త :** వేటకొడవలితో దాడికి గురైన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపాలిటిలోని సురంగల్‌లో ఒకే కుటుంబానికి చెందిన రామగళ్ళ ప్రసాద్, తండ్రి, నందం, నందం తండ్రి, కీ.శే ఎల్లయ్య, సావిత్రి, భర్త నందం, లు కలిసి పథకం ప్రకారం, ప్రసాద్ సోంత బాబాయ్, అయిన శ్యామ్ (45) తండ్రి ఎల్లయ్య, ను అక్టోబర్ 11, 2025 నాడు సురంగల్ సర్వే నెం 42లో ఉన్న 250 గజాల స్థలంపై మృతుడు శ్యామ్ ముగ్గురి అన్నదమ్ములకు సమానవాటా ఉంటుందని, ప్రశ్నించ దంతో అట్టి స్థలం మాదే అంటు ప్రహరి నిర్మస్తున్న మృతుడు శ్యామ్ తన అన్న కొడుకు ప్రసాద్‌ను ప్రశ్నించి తిరిగి వెళ్తుండగా పథకం ప్రకారం అప్పటికే తన వెంట తెచ్చుకున్నటువంటి వేట కొడవలితో తన బాబాయ్ శ్యామ్‌పై కత్తితో మెడబాగం, ఎడమచేతిని, నరికి బాడీలో పలుచోట్ల తీవ్రంగా కత్తిపోట్లు దింపడంతో హైద్రాబాద్‌లోని ఒలివ్ ఆసుపత్రిలో రెండు రోజులు చికిత్స, పోందినతరువాత ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు, అక్కడ చికిత్స పోందుతూ తేది16.10.2025 నాడు ఉదయం 8 గంటల సమయంలో మరణించాడని తెలిపారు, నిందితులను తేది 12.10.2025 నాడు పోలీసులు అదుపులోకి తీసుకోని నిందిదితులను రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మేడ్చల్, అక్టోబరు16 ప్రభాతవార్త :** గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ చెక్‌పోస్టు తనూజ లాడ్జ వద్ద ఓ వ్యక్తి మృతి చెంది ఉన్న విషయాన్ని గురువారం స్థానికులు గుర్తించారు. స్థానికులు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారించి గుర్తు తెలియని వ్యక్తిగా నిర్ధారించారు. మృతుడి వయస్సు సుమారు 40 నుండి 45 సంవత్సరాల వరకు ఉంటుందని గుర్తించారు. అతని ఒంటిపై ఎల్లో, వైట్, బ్లాక్ చారలు టీ షర్ట్, జీన్స్ ప్యాంట్ దరించి ఉన్నాడని, అతని గురించి తెలిసిన వారు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. మృతదేహన్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



జిల్లా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**తాండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** రోగులకు మెరుగైన వైద్యం అందించేలా దృష్టి సారించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సూచించారు. గురువారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వినయ్‌కుమార్‌తో కలిసి ఆసుపత్రిలోని పలు వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. మెడికల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులను పలకరించారు. వైద్య సేవలు ఎలా అందిస్తున్నారంటూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రికి సంబందించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే పేదలను దృష్టిలో ఉంచుకొని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. విధి నిర్వాహణలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. ఆసుపత్రిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది ఉన్నారు.

# పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## బాలింతలు,చిన్నారులకు పోషకాహారంపై అవగాహన

### జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి



పోషణమాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి

**కొడంగల్,అక్టోబరు16 ప్రభాతవార్త :** పోషక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి,పీసీసీ ప్రతినిధి ఎండీ.యుసుఫ్ అన్నారు. గురువారం స్దానిక కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో ఐసీడీఎస్ సిడిపిఓ రూప అధ్యక్షతన ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి,పిసిసి ప్రతినిధి ఎండీ.యుసుఫ్,ఐసీడీఎస్ పిడి కృష్ణవేణి ముఖ్య అధితులుగా హజరైయ్యారు.ఈ సందర్భంగా ఐసిడీఎస్ పిడి కృష్ణవేణి మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమం ద్వారా గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు పోషక ఆహారం ప్రాముఖ్యతను వివరించారు.ఆరోగ్య నిర్వహణపై అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.రక్తహీనత గల తల్లులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు,బాలింతలతో పాటు ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారం అందించడంవల్ల వారిలో రక్తహీనత దూరం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చన్నారు.భోజనంలో ప్రధానంగా పాలు,కోడిగుడ్లు,బాలామృతం లాంటి పదార్ధాల ద్వారా ఆరోగ్యం మెరుగుదలకు తోడ్పడుతుందన్నారు. చిన్నారులు,కిశోరబాలికలు, గర్భిణీలు పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకొని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.



చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు

గర్భిణీలు నాణ్యమైన పౌష్టిహారం తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తహీనత సమస్య లేకుండా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు.ఆరోగ్యానికి ఉపయోగపడే ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు చిరుధ్యానాలు తీసుకోవడం శ్రేయస్కరం అన్నారు.అనంతరం గర్భిణీలకు శ్రీమంతం,చిన్నారులకు అన్నప్రాసన,అక్షరభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు జయశ్రీ,మంజుల,నిర్మల ,మణిమాల ,దశమ్మ,ప్రభలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు అరుణ,శ్రీలత ,జీవనజ్యోతి,అరుణ తదితరులు పాల్గొన్నారు.



గర్భిణీలకు శీమంతాలు నిర్వహించిన సూపర్‌వైజర్ నాగమణి,అంగన్‌వాడి టీచర్ల దృశ్యం

## జంక్‌ఫుడ్ తినటం వల్ల నష్టాల గురించి అవగాహన

**శామీర్‌పేట, అక్టోబరు 16, ప్రభాతవార్త;** శామీర్‌పేటలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం శామీర్‌పేటలోని అంగన్‌వాడి కేంద్రంలో గ్రామస్థాయి పోషణ మాసం కార్యక్రమంను అంగన్‌వాడి టీచర్లు నిర్వహించారు. దీనిలో తల్లులతో పాటు పిల్లలకు, పెద్దలకు చక్కెర, నూనె తగ్గించి, బయటి జింక్‌ఫుడ్ తినటం వల్ల నష్టాల గురించి పెరటితోట పెంపకంతో జరిగే లాభాలు వాటిపై తల్లులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా గర్భిణీస్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహించి వారిని ప్రోత్సహించినట్లు వారు తెలిపారు. 6నెలల పూర్తి అయిన పిల్లలకు అన్నప్రసన్నం చేయటం జరిగిందన్నారు. 3సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడి టీచర్లు నిర్మల, శకుంతల, రమాదేవి, పావణి, గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



పోషణమాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాస్

## పౌష్టికాహారంతోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం

### తహశీల్దార్ శ్రీనివాస్

**కోట్‌పల్లి, అక్టోబరు 16, ప్రభాతవార్త;** పౌష్టికాహారంతోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలోని ద్వాక్రా భవనంలో ఐసీడీఎస్ అధ్వర్యంలో నిర్వహించిన పోషణమాసంలో అయన పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. అంగన్‌వాడీల ద్వారా అందించే పదార్థాల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయన్నారు. చిరుధాన్యాలు ఆకుకూరలతో తయారు చేసిన పోషకాహర పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. పోషక విలువలతో కూడిన ఆహారంపై విద్యార్థులకు, గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం ఐసీడీఎస్ సుపర్‌వైజర్ ధనలక్ష్మి మాట్లడుతూ. ప్రతి గర్భిణీ రక్తహీనతతో ఉండకుండా ఐరన్ ప్రోటీన్‌తో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న బాలామృతం ఏ విధంగా పెట్టాలనే దానిపై తల్లులకు తెలియజేశారు. అదే విధంగా మునగాకు, కరివేపాకు పొడిని తయారు చేసే విధానాన్ని తెలియజేశారు. ప్రతి ఒక గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపై అవగాహన ఉండాలని వారు పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మణ్, సీఎచ్ఓ ఖయ్యుం, అంగన్‌వాడీ టీచార్లు బాలింతలు, గర్భిణీలు, తదితరులు పాల్గోన్నారు,



కోట్‌పల్లి మండల కేంద్రంలో గర్భిణీలతో తహశీల్దార్ శ్రీనివాస్, ఐసీడీఎస్ సుపర్‌వైజర్ ధనలక్ష్మి

## చిట్లపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

**కొడంగల్,అక్టోబరు 16, ప్రభాతవార్త;** మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామంలో మంజూరైన అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేశారు.గురువారం కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త తదితరులు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని,అందులో భాగంగా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల పక్కా భవనాల నిర్మాణానికి నిధుల మంజూరీతో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోడల రాంరెడ్డి,మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీలు శివప్ప ,ప్రవీణ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండగా షాది ముబారక్

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి ,, షాదీ ముబారక్ ఉన్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరి కూడా మండలానికి సంబంధించి 69 చెక్కులు, కొత్తూరు మండలానికి చెందిన 11 కళ్యాణ లక్ష్మి ,, షాదీ ముబారక్ కు సంబంధించిన చెక్కులను మొత్తం 80 మంది లబ్ధిదారులకు రూ. 80,09,280 విలువైన చెక్కులు ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపడుచులకు అండగా షాది ముబారక్, కల్యాణలక్ష్మి ,, చెక్కులు నిరంతరం ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మండలాల నాయకులు లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కీసర, అక్టోబరు16,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సుర్కి బాబయ్య గౌడ్ ఫంక్షన్‌హాల్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే "అంగీకార్ 2025" ఘనం గా నిర్వహించారు.ఈ సంద ర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రధానమంత్రి స్వనిధి ,ఆయుష్మాన్ భారత్,ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన,ప్రధానమంత్రి ఉజ్వల యోజన,ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి స్దాయిలో అవగాహన కల్పించారు.లబ్దిదారుల ఎంపిక విదానం ధరఖాస్తు ప్రక్రియ ప్రతి పథకం ప్రయోజనాలు గురించి స్పష్టంగా వివరించారు.పేద,మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఈ పథకాల వల్ల ఎలా మేలు కలుగుతుందన్న అంశంపై చర్చించడం జరిగింద న్నారు.ప్రజలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వ పథకాలు అందరికి అందుబాటులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్‌నారాయణరెడ్డి,డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్‌కుమార్,రెవెన్యూ అధికారి నాగేశ్వర్‌రావు,రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సాయిరాజ్,ఎంవిరాన్మెంటల్ ఇంజనీరు శ్రావణ్‌కుమార్,వార్డుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

